కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు : మంత్రి డా.సీదిరి అప్పలరాజు

విశాలాంధ్ర - పలాస : రాష్ట్రంలో కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు పని చేస్తున్నాయని, ఈ పాఠశాలల్లో చదువుకున్న పదో తరగతి విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో తమ సత్తాను చాటుకున్నారని రాష్ట్ర మత్స్య, పశుసంవర్ధక శాఖా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. జగనన్న ఆణిముత్యాలు పంపిణీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కాశీబుగ్గ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిభ కనబర్చిన ప్రతి విద్యార్థికి ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రోత్సహించడంతో పాటు మరింత మంది విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దేలా చేయాలన్నదే ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి లక్ష్యమని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఉన్నత స్థానాల్లో నిలదొక్కుకోవాలని సూచించారు. ప్రకృతిలో ఉన్న కొండలు, సముద్రాన్ని చూసి విద్యార్థులు ఎంతో స్ఫూర్తి పొందాలని అన్నారు. ఎన్ని కష్టాలొచ్చినా అవి అలానే ఉంటాయని, వాటి ద్వారా మనం ఎంతో నేర్చుకోవచ్చని అన్నారు. విద్య కోసం ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి అందిస్తున్న ప్రోత్సాహకాలు ఇతర రాష్ట్రాల్లో లేదని అన్నారు. గత పాలకులు నిర్లక్ష్యం వహించారని, వైసీపీ పాలనలో నాడు నేడు పథకం ద్వారా పాఠశాలలు, కళాశాలలు పూర్తిగా ఆధునీకరణ చేస్తూ సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారని అన్నారు. గతంలో చెట్ల కింద

పాఠాలు నేర్పే ఉపాధ్యాయులు ఇప్పటికీ ఉన్నారని, కాని నేడు ఆ దుస్థితి లేదని, బెంచీలు వేసి విద్యార్థులకు విద్యను అందించే స్థాయికి ముఖ్యమంత్రి జగన్ తీసుకొచ్చారని అన్నారు. విద్యార్థులు చదువుకునేందుకు తల్లిదండ్రులకు ఆర్థిక భారం లేకుండా పలు పథకాలను వైసీపీ ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో పదో తరగతి, ఇంటర్‌లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను మరింత ప్రోత్సహించడం కోసం జగనన్న ఆణిముత్యం పథకంతో సరికొత్త ఆలోచన చేశారని అన్నారు. నియోజకవర్గ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు అవార్డులు, సత్కారాలు చేస్తూ విద్యార్థి గౌరవాన్ని పెంచే కార్యక్రమం చేపడుతున్నామని అన్నారు. అమ్మఒడి, విద్యాదీవెన, వసతి దీవెన వంటి పథకాలు అమలు ద్వారా ప్రజానీకం ఆశీర్వాధాలను ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి పొందుతున్నారని అన్నారు. ముఖ్యంగా విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు బాటలు వేయడానికి విద్యాసంస్కరణలు తీసుకొస్తున్న వైసీపీ ప్రభుత్వం చిన్నారుల చదువుకు, తల్లిదండ్రులకు కావాల్సిన ఆర్థిక భరోసాను కూడా అందిస్తున్నారని అన్నారు. విద్యాకానుక ద్వారా 3 జతల ఏకరూప దుస్తులు, ఒక జత బూట్లు, 2 జతలు సాక్స్‌లు, పాఠ్య పుస్తకాలు, బ్యాగ్‌లతో కిట్లును అందిస్తూ అండగా నిలుస్తున్నారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 40 లక్షల మంది విద్యార్థులకు జగనన్న విద్యాకానుకను అందిస్తున్నారని, ఒకటి నుంచి ఇంటర్ వరకు చదువుతున్న విద్యార్థులకు అమ్మఒడి కింద ఏడాదికి 15వేల రూపాయలు అందజేస్తున్నామని అన్నారు. అంతకు ముందు పాఠశాల ఆవరణలో గల డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం ప్రతిభా సాధించిన విద్యార్థులకు అవార్డులందించి సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.తిరుమల చైతన్య, ఉప విద్యాశాఖాధికారిణి పగడాలమ్మ, పలాస, వజ్రపు కొత్తూరు, మందస విద్యాశాఖాధికారులు సి.హెచ్.శ్రీనివాస రావు, తులసిరావు, లక్ష్మణరావు, పలాస మున్సిపల్ వైస్ చైర్మన్ మీసాల సురేష్‌బాబు, ఎఎంసి చైర్మన్ పి.వి.సతీష్, ఎంపిపి ప్రతినిధి ఉంగ సాయిక్రిష్ణ, మందస ఎంపిపి డొక్కరి దానయ్య, వజ్రపుకొత్తూరు పిఎసిఎస్ అధ్యక్షులు దువ్వాడ మధుకేశవరావు, సి.హెచ్.సి చైర్మన్ డబ్బీరు భవానీశంకర్‌లతో పాటు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వ్యవసాయమే రాష్ట్ర అభివృద్ధికి మూలం

విత్తనాల పంపిణీలో మాజీ డిప్యూటీ సిఎం ధర్మాన కృష్ణదాస్

విశాలాంధ్ర - నరసన్నపేట : వ్యవసాయమే రాష్ట్ర అభివృద్ధికి మూలమని, నాలుగేళ్ళలో వ్యవసాయాన్ని ఒక పండుగలా ముఖ్యమంత్రి, వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి మార్చారని మాజీ డిప్యూటీ సిఎం, ధర్మాన కృష్ణదాస్ అన్నారు. శుక్రవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీలో రైతులకు ఆయన వరి విత్తనాలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వ్యవసాయం దండుగని గత ముఖ్యమంత్రి, చంద్రబాబు రైతులపై విషం చిమ్మారని, జగన్మోహన్‌రెడ్డి సిఎం అయిన వెంటనే రాష్ట్రంలో ప్రతీ సచివాలయానికి అనుబంధంగా రైతు భరోసా కేంద్రాన్ని ఏర్పాటు చేసి, వరి విత్తనాలు పంపిణీ నుండి చివరకు పంట కొనుగోలు చేసేవరకూ అన్నదాతలకు అన్ని వేళలా అండగా నిలిచి, రాష్ట్రంలో సస్య విప్లవం తీసుకువచ్చారని తెలిపారు. అంతేకాక ప్రతీ సంవత్సరం రూ.13,500

పెట్టుబడి సాయాన్ని రైతు భరోసాగా అందచేస్తున్నారని, గత ప్రభుత్వ హాయాంలో రైతులకు నాసిరకం విత్తనాలు పంపిణీ చేసి, రైతుల జీవితాలతో ఆటలాడుకుంటే నేడు జగనన్న ప్రభుత్వ హాయాంలో పూర్తి పారదర్శకంగా నాణ్యమైన విత్తనాలు అందిస్తూ రైతుల కళ్ళల్లో వెలుగులు నింపుతోందని అన్నారు. రైతాంగం నమ్ముకున్న వ్యవసాయ రంగానికి జగన్ అందిస్తున్న సంక్షేమ పథకాలు ఇంకే రాష్ట్రంలో అమలు కావటం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయితీ సర్పంచ్, బురల్లి శంకరరావు, ఏఎంసి చైర్మన్, దుంపల భాస్కరరావు, పిఏసియస్ అధ్యక్షులు, పొన్నాన దాలినాయుడు, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్, శిమ్మ నేతాజీ, వైసిపి నాయకులు, పంగ బావాజీనాయుడు, చింతు రామారావు, కనపల శేఖర్‌రావు, ముద్దాడ బైరాగినాయుడు, మాజీ ఏఎంసి చైర్మన్లు, వాన వెంకట గోవిందరాజులు, వ్యవసాయశాఖ ఏడిఏ, కె.రవీంద్రభారతి, ఏవో, కె.సునీత, ఎఎంసి పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

చీఫ్ ఎలక్టోల్ అధికారి వీడియోకాన్ఫరెన్స్

విశాలాంధ్ర - శ్రీకాకుళం : చీఫ్ ఎలెక్ట్రోల్ ఆఫీసర్, ఆంధ్రప్రదేశ్ వారు నిర్వహించిన ఎలక్షన్ వీడియో కాన్ఫరెన్స్ లో శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ ఎలక్షన్ లకు సంబంధించి ఎస్-ఎస్ఆర్, 2024 మీద పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. ఇందులో బాగముగా 1395 పెండింగ్ క్లెయిమ్స్‌ను షెడ్యూల్ ప్రకారం క్లియర్ చేస్తామని మరియు అబ్నార్మల్ చేర్పులు లేదా తొలగింపులు జరగకుండా తగు చర్యలు తీసుకుంటామని, డోర్ నెంబర్లు, 100 సంవత్సరాలు నిండిన ఎలెక్ట్రోలర్స్ పై బీఎల్‌వో డోర్ టు డోర్ సర్వేలో క్లియర్ చేస్తామని, ఎలక్షన్ పిటిషన్ లో ఉన్న ఈవీఎంలు ప్రైవేట్ కాలేజీలో ఉన్నాయని వాటిని గవర్నమెంట్ కాలేజీకి షిఫ్టింగ్ చేయడానికి పర్మిషన్ ఇవ్వమని చీఫ్ ఎలెక్ట్రోల్ ఆఫీసర్ ఆఫీసర్ ని కోరారు. చీఫ్ ఎలెక్ట్రోల్ ఆఫీసర్ ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ 100 సంవత్సరాలు నిండిన ఎలక్ట్రాలర్స్ కి రీ వెరిఫై చేయాలన్నారు. యంగ్ ఎలక్ట్రోలర్స్ కి యాడ్ చేయాలన్నారు. మున్సిపల్ పరిధిలో ఉన్న షెల్టర్ లేని ఎలక్ట్రోలర్స్ ని ఐడెంటిఫై చేసి ఎస్ఎస్ఆర్, 2024 షెడ్యూల్ ప్రకారం ఎన్రోల్ చేయాలన్నారు. మరియు మున్సిపల్ కమిషనర్‌లు డోర్ టు డోర్ సర్వే లో ఇన్వాల్వ్ కావాలని ఆదేశించారు.

ఇష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలు

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు : విద్యార్థులు ఇష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని అక్కుపల్లి ప్రభుత్వ బి.సి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ముంజేటి పాపారావు అన్నారు. పాఠశాలలో పదో తరగతి చదివి రాష్ట్ర స్థాయిలో బి.సి గురుకుల పాఠశాలల్లో నాలుగో స్థానం సాధించి ఇటీవల విజయవాడలో జరిగిన సభలో సన్మానం పొందిన ఎం.బాలవర్ధన్‌కు పాఠశాల ఆవరణలో శుక్రవారం అభి నందించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రకటించిన నగదు బహుమతిని 3 వేల రూపాయలు బాలవర్ధన్‌కు, 2వేల రూపాయలు ప్రసాద్‌కు, వెయ్యి రూపాయలు సిద్దుకు అందజేసి సత్కరించారు. ఈ,సందర్భంగా ప్రిన్సిపాల్ పాపారావు మాట్లాడుతూ జిల్లాలో గల బి.సి గురుకుల పాఠశాలల్లో అక్కుపల్లి విద్యార్థి బాలవర్ధన్ మొదటి స్థానం నిలిచారని అన్నారు. ఈ ఏడాది కూడా ఉత్తమ ఫలితాలు సాధనకు విద్యార్థులు కృషి చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మైనర్ బాలికపై లైంగిక దాడి... డీఎస్పీ విచారణ

విశాలాంధ్ర - కొత్తూరు : మండల కేంద్రంకు ఒక మారుమూల గ్రామంలో ఒక చిన్నారి బాలిక పై అదే గ్రామానికి చెందిన ఓ కళాశాల్లో చదువు తున్న మైనర్ వ్యక్తి లైంగిక దాడి కి పాల్పడ్డాడు. ఈ సంఘటన రెండు రోజులు క్రితం చోటు చేసుకుంది పోలీస్ స్టేషన్ కు అందిన ఫిర్యాదుపై ఏసీ.ఐ గోవింద్ కేసు నమోదు చేశారు..టెక్కలి డిఎస్పీబాలచంద్ర రెడ్డి శుక్రవారం ఆ గ్రామానికి చేరుకొని విచారన జరిపారు. బాధిత బాలికను వైద్య పరీక్షల కోసం పాలకొండ ప్రభుత్వ ఏరియా అస్పత్రికి డిఎస్పీ ఆదేశాలు పై పంపంచారు.

శతశాతం అక్షరాస్యతే లక్ష్యం : రాజలక్ష్మి

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : చిన్నతనం నుండి చదవు పట్ల తగిన శ్రద్ధ ఉంటే చక్కని ఫలితాలు దక్కుతాయని, జీవితం ఉన్నతంగా తీర్చిదిద్దు కోవచ్చని మున్సిపల్ ఛైయిర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి అన్నారు. మున్సిపల్ ప్రాధమిక పాఠశాలలో ముఖ్యమంత్రి విద్యా దీవెన కిట్ల పంపిణీ కార్యక్రమంలో 14వ వార్డు కౌన్సిలర్ నీలాపు లక్ష్మితో కలిసి పాల్గొని విద్యార్థులకు కిట్లను అందజేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు విద్యా దీవెన పథకాన్ని ప్రవేశపెట్టి ప్రైవేటు విద్యా సంస్థలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో పేద మధ్య తరగతి కుటుంభాలకు చెందిన చిన్నారులకు నాణ్యమైన విద్యను అందించేలా కృషి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో శతశాతం అక్షరాస్యత లక్ష్యంగా ప్రతీ ఒక్కరు వ్యవహరించాలని కోరారు. ప్రతీ కుటుం భంలో చిన్నారులు చదువుకునేలా అవసరమైన అన్ని వసతులు సమకూర్చడంలో భాగంగా నాడు నేడు పథకం ద్వారా పాఠశాలలను వృద్ధి చేయడం, అమ్మ ఒడి పథకం ద్వారా ఆర్థిక సహాయం, గోరుముద్ద ద్వారా పౌష్టికాహారం అందివ్వడం జరుగుతుందని, అవకాశాలను చిన్నారుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకుని రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధాయులు నీలాచలం, వై.సి.పి యువ నాయకులు బుడ్డేపు త్రినాధ్, పిలక విజయ్‌భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ట్రూ అప్ చార్జీలు, సర్దుబాటు చార్జీలను ఎత్తివేయాలి

- ప్రిపెయిడ్ స్మార్ట్ మీటర్ల ఏర్పాటు ఉపసంహరించుకునే వరకు పోరు
- సీపీఐ జిల్లా కార్యదర్శి బలగ శ్రీరామ్మూర్తి

విశాలాంధ్ర - గార : విద్యుత్ ట్రూఅప్ చార్జీలు, సర్దుబాటు చార్జీలు ఎత్తివేయాలని, ప్రీపెయిడ్ స్మార్ట్మీటర్ల ఏర్పాటు ఉపసంహరించుకోవాలని, ప్రత్యేకించి అదాని, షిర్డీసాయి కంపెనీలతో జరిగిన విద్యుత్ ఒప్పందాలపై పునఃపరిశీలన జరగాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బలగ శ్రీరామ్మూర్తి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన జిల్లా కేంద్రంగా ఒక ప్రకటనను విడుదల చేశారు. స్థానిక దాసరి నాగభూషణ్ క్రాంతి భవన్ శుక్రవారం జిల్లా కార్యవర్గం, సమితి సమావేశాలు జిల్లా సహాయ కార్యదర్శి లండ వెంకటరావు అధ్యక్షతన జరిగాయని, ఈ కార్యక్రమాలకు రాష్ట్ర సహాయ కార్యదర్శి జే వి సత్యన్నారాయణ మూర్తి ముఖ్య అతిధిగా విచ్చేశారని వెల్లడించారు. ఈ సమావేశాల్లో విద్యుత్ సంస్కరణల పై పలు కీలక అంశాలను చర్చించినట్లు శ్రీరామ్మూర్తి ప్రకటన ద్వారా వివరించారు. రాజస్థాన్, చండీఘర్ వంటి రాష్ట్రాల్లో రూ.7,100, రూ.7,900 లకే స్మార్ట్ మీటర్లు లభిస్తున్నప్పటికీ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మాత్రం ఒక్కో స్మార్ట్ మీటరుకు రూ.36,970 చొప్పున్న చెల్లిస్తున్నారని ఆరోపించారు. ఈ నెల 18వ తారీఖున విజయవాడలోని వామపక్షాల ఆధ్వర్యంలో విద్యుత్ సమస్యలపై రాష్ట్ర స్థాయి సదస్సులో జిల్లా నుంచి అధిక సంఖ్యలో ప్రజానీకం పాల్గొని, విజయవంతం చేయాలని ఆయన కోరారు. 20 నుంచి 25వ తారీఖు వరుకు రౌండ్ టేబుల్ సమావేశాలు, చర్చావేదికలు, సధస్సులు క్షేత్ర స్థాయిలో నిర్వహించాలని జిల్లా సిపిఐ శ్రేణులకు పిలుపునిచ్చారు. 25వ తారీఖు తరువాత జిల్లా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రులకు, ప్రజాప్రతినిధులకు విద్యుత్ సమస్యలపై వినత పత్రాలను అందజేయాలని కోరారు. అలాగే సిపిఐ పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేయడంతో పాటు, జిల్లాలోని మరుగున పడిపోయిన పలు సమస్యల పట్ల ప్రజా పాలకులను నిలదీయాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో సిపిఐ పార్టీ కార్యవర్గ సభ్యులు, సమితి సభ్యులు పాల్గొన్నారు.

మాతా శిశు మరణాలను నివారించాలి

తల్లిపాలు ఆవశ్యకతపై అవగాహన కల్పించాలి : జిల్లా కలెక్టర్ శ్రీకేశ్ లాఠకర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం : జిల్లాలో మాతా శిశు మరణాలు సంభవించకుండా చూడాల్సిన బాధ్యత సంబంధిత పి.హెచ్.సి, సి.హెచ్.సి వైద్యులపై ఉందని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ తేల్చిచెప్పారు. ఈ ఏడాది జనవరి నుండి ఏప్రిల్ వరకు వివిధ కారణాలతో సంభవించిన మాతా శిశు మరణాలపై కలెక్టర్ అరా తీశారు. మాతా, శిశు మరణాలకు గల కారణాలను సబ్ కమిటీ ద్వారా అడిగి తెలుసుకున్నారు. మాతా శిశు మరణాల్లో వైద్యుల నిర్లక్ష్యం లేనప్పటికీ, ఇటువంటివి జరగకుండా చూడాల్సిన బాధ్యత వైద్యులపై ఉందని స్పష్టం చేశారు. ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాల్లోని వైద్యులు సమయపాలన పాటించడం లేదని, ఆదివారం మరియు సెలవు దినాల్లో వైద్యులు అందుబాటులో ఉండటం లేదనే ఫిర్యాదులు తమ దృష్టికి వచ్చాయన్నారు. వైద్యులు తమకు కేటాయించిన విధులకు తప్పక హాజరుకావాలని, అలాగే సాయంత్రం 4గం.ల వరకు విధుల్లో ఖచ్చితంగా ఉండాలన్నారు. విధులకు గైర్హాజరైన, సమయపాలన పాటించని వారిపై చర్యలు తప్పవన్నారు. జిల్లాలో మాతా శిశు మరణాల నివారణ, ఇతర అంశాలపై వైద్యాధికారులు, పి.హెచ్.సి,సి.హెచ్.సి వైద్యులు మరియు సిబ్బందితో జిల్లా కలెక్టర్ శుక్రవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మాతా, శిశు మరణాల

నివారణకు వైద్యులు అంకిత భావంతో పనిచేయాలని, ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని సూచించారు. వైద్యుల నిర్లక్ష్యం కారణంగా మరణాలు సంభవిస్తున్నాయనే భావన ప్రజల్లో ఉండరాదని హితవు పలికారు. మాతా, శిశు మరణాలు సంభవించడం బాధాకరమని, ఇకపై ఇటువంటివి పునరావృతం కారాదని హితవు పలికారు. హైరిస్క్ కేసులను ముందుగా గుర్తించి సాధ్యమైనంత మేరకు ప్రాణాలు కాపాడుటకు ప్రయత్నించాలని ఆయన చెప్పారు. తల్లిపాల ఆవశ్యకత పట్ల తల్లులకు వివరించాలని, ఈ విషయంలో ఏ.ఎన్.ఎంలు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. బి.మీనాక్షి, జిల్లా మాస్ మీడియాధికారి పి.వెంకట రమణ, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా.ఆర్.వి ఎస్.కుమార్, ఉప వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.లక్ష్మీ తులసి, రిమ్స్ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి గైనికాలజిస్ట్ డా.పార్వతి, పి.హెచ్.సిలకు చెందిన వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులందరికీ జీవీకే కిట్లు

విశాలాంధ్ర - జలుమూరు : ప్రభుత్వ పాఠశాలలో చదువు తున్న విద్యార్థులు అందరికీ జగనన్న విద్యా కానుక కిట్లు అందేలా చర్య లు తీసుకోవాలని జలుమూరు ఎంపీపీ వాన గోపి అన్నారు. జలుమూరు కేంద్రంలోని పాఠశాలలో విద్యార్థులకు కిట్లు పంపిణీ ఆయన పరిశీలించారు. విద్యాభివృద్ధికి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని గుర్తు చేశారు. అమ్మ ఒడి, జేవీకే కిట్లు, విద్యా దీవెన, వసతి దీవెన, నాడు-నేడు పనులు మర్చిపోలేమన్నారు.

ఆన్‌లైన్‌లో డిగ్రీ ధరఖాస్తులు

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2023-2024 విద్యా సంవత్సరానికి వివిధ కోర్సుల్లో ప్రవేశానికి ఆన్‌లైన్ ద్వారా ధరఖాస్తులు చేసుకోవాలని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రబీన్‌కుమార్ పాఢి తెలిపారు. తెలుగు ఒఢియా మాధ్యమాల్లో బి.ఏ పొలిటిక్స్ (మేజర్), హిస్టరీ (మైనర్), ఒడియా (మేజర్), బి.ఎస్సీ మేథ్స్ (మేజర్) కంప్యూటర్ సైన్స్(మైనర్), బోటనీ (మేజర్), జూయాలజీ (మైనర్), బి.కాం., జనరల్ (మేజర్), కంప్యూటర్ అప్లికేషన్స్ (మైనర్) కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఝఝ.ఖజూంఎప్రవ.ఖజూ.స్త్రశీజ.అఅ వెబ్‌సైట్ ద్వారా ఈ నెల 19 నుండి 24 వరకూ ధరఖాస్తులు సమర్పించుకునే అవకాశం ఉన్నందున విద్యార్థులు వినియోగించుకోవాలని ప్రిన్సిపల్ కోరారు.

అన్నాక్యాంటీన్‌కు 150 ప్లేట్లు వితరణ

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : స్థానిక మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయ అవరణలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీనుకు మండలం శ్రీజగన్నాథ పురం గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు సాసుమంతు ఆనందరావు సుమారు రూ. 15 వేలు విలువ కలిగిన స్టీల్ ప్లేట్లును శుక్రవారం అన్న క్యాంటీన్ నిర్వాహకులను అందజేశారు. అన్న క్యాంటీను ద్వారా వందలమంది పేదలకు రూ. 5లకే రుచికరమైన భోజనం అందించటం జరుగుతుందని, అలాంటి అన్న క్యాంటీనుకు తన వంతు సహాయసహకారం అందించటం సంతోషకరంగా ఉందని ఆనందరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ వెలమల విజయలక్ష్మి కామేశ్వరావు, టీడీపీ నాయకులు కోరాడ పెద్దగోవింద్, సకలాభక్తుల రాంకుమార్, బోయిన ఋత్విక్, తదితరులు పాల్గొన్నారు.

కోదండ రామాలయం ఆస్తుల పరిరక్షణకు ధర్మాన సోదరులు కృషి చేయాలి

విశాలాంధ్ర - శ్రీకాకుళం రూరల్ : నగరంలోని పాలకొండ రోడ్‌లో వెలసిన పురాతన దేవాలయం కోదండ రామాలయానికి చెందిన ఆస్తుల పరిరక్షణకు మంత్రి ధర్మానప్రసాదరావు, మాజీ డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్‌లు కృషి చేయాలని కోదండ రామాలయం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ చెట్టు నాగేశ్వరరావు కోరారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆలయానికి సంబంధించి వందల ఎకరాలు ఉన్నప్పటికీ వాటి నుండి శిస్తు రాకపోవడంతో దీప ధూపనైవేద్యం పెట్టలేని పరిస్థితిలో ఆలయం ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నరసన్నపేట మండలం పోతయ్య వలసలో వందల ఎకరాలు ఉన్నప్పటికీ వాటినుండి శిస్తురావడం లేదని, ఈ విషయమై కోర్టును ఆశ్రయించడంతోపాటు పలుమార్లు జిల్లా ఉన్నతాధికారులకు సమస్య పరిష్కరించాలని వినతి పత్రాలు ఇచ్చిన ఫలితం లేకపోయిందని ఆయన వాపోయారు. ఈ రెండు నియోజకవర్గాలకు సంబంధించిన ధర్మాన సోదరులు చొరవ చూపి, కోదండ రామాలయం ఆస్తుల నుంచి శిస్తు వచ్చేలా సంబంధిత రైతులతో మాట్లాడి సమస్య పరిష్కరించాలని చెట్టు నాగేశ్వరరావు కోరారు.

ప్రమాదాల నివారణకు సమన్వయంతో పనిచేద్దాం

విశాలాంధ్ర - శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : జిల్లా రవాణా శాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన మురళీకృష్ణ, శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ జి.ఆర్.రాధికను మర్యాద పూర్వకంగా కలుసుకుని' పుష్పగుచ్ఛం అందజేశారు. రహదారి భద్రత నియమాలపై వాహన చోదకులకు అవగాహన కల్పించి,రవాణా శాఖ పోలీసు శాఖ సమన్వయం చేసుకుంటూ ప్రమాదాలు నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు.

పట్టుబడ్డ అక్రమ మద్యం.. ఇద్దరు అరెస్టు

విశాలాంధ్ర - పొందూరు : అక్రమంగా మద్యం తరలిస్తున్న బెల్ట్ షాప్ యజమాన్యులుపై ఎస్ ఈ బి టాస్కో ర్స్ సిబ్బంది డేగ కన్ను వేసింది. మండలానికి చెందిన ఇద్దరు బెల్టుషాపుల నిర్వాహకులు అక్రమంగా మద్యం సీసాలు తరలిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు గురువారం రాత్రి టాస్కోర్స్ పొందూరు ఎస్ఈబీ ఎస్సై యెన్ని చంద్రమోహన్ సిబ్బందితో దాడి చేసి రైల్వేస్టేషన్ సమీపంలో చిన కొంచాడ గ్రామానికి చెందిన పొట్నూరు వరదరాజులను అరెస్టు చేసి 40 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. శ్రీకాకుళం ఎస్ఈబీ సీఐ రాజులనాయుడు శు క్రవారం సిబ్బందితో దాడిచేసి కింతలి సమీపంలో కింతలి గ్రామానికి చెందిన జి. శ్రీనివాస రావును (బాంబులశ్రీను) పట్టుకుని 126 మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని అరెస్టు చేసారు. కేసు నమోదు చేసి ఇద్దరిని రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు.

స్నేహితుడు కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : స్థానిక మండల వీధిలో నివాసముంటున్న రాజశేఖర్ (పెద్ద), గత సంవత్సరం మరణించారు. ఇంటి పెద్ద దిక్కు చనిపోవటంతో కుటుంబం ఒక్క సారిగా అతలాకుతలం అయిపోయిందని, మూడేళ్ళ కూతురుతో ఇంటిపోషణ కష్టతరమౌతుందని రాజశేఖర్ చిరకాల మిత్రుడు, చిన్న నాటి మిత్రుడు కలివరపు సూర్యప్రకాష్ (ఎస్.ఎస్.ఎస్) ఒక ప్రకటనలో తెలిపారు. కుటుంబాన్ని ఆదుకోవాలనే తపనతో శుక్రవారం ఐదు వేల రూపాయలు ఆర్థికసాయం అందించి మాట్లాడుతూ మూడేళ్ళ చిన్నారి పేరు మీద (ఎఫ్ డీ) స్థిర నిధితో కుటుంబానికి అండగా ఉంటామని, దయగల దాతలు ముందుకు వచ్చి ఈ కుటుంబాన్ని ఆదుకోవాలని, వివరాలకు కలివరపు. సూర్యప్రకాష్, (స్మాల్ సర్వీస్ టూ సొసైటీ) నెంబర్ 9390610820 కు సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో గన్నవరపు నరసింహమూర్తి, దేవాది రామరాజు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి స్వచ్ఛమైన త్రాగునీరు

- ఏపీ శాసన సభాపతి తమ్మినేని సీతారాం

విశాలాంధ్ర - ఆమదాలవలస : ప్రతి పల్లెల్లోనూ ప్రజలు తాగునీటికి ఇబ్బంది పడకూడదనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ సర్కార్ అడుగులు వేస్తుందని ఏపీ శాసన సభాపతి తమ్మినేని సీతారం పేర్కొన్నారు. శు క్రవారం ఆమదాలవలస మండలంలో గాజుల కొల్లి వలస గ్రామం, ఆర్ ఆర్ కాలనీ లో సుమారు 113.46 లక్షల వ్యయంతో జల జీవన్ మిషన్ పథకంలో భాగంగా ఇంటింటికి కొళాయి లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సభాపతి మాట్లాడుతూ ప్రతి వ్యక్తికీ రోజుకు సగటున 55 లీటర్ల త్రాగు నీటిని అందించడమే ఈ పథకం యొక్క అంతిమ ఉద్దేశ్యం అన్నారు. జల జీవన్ మిషన్ పథకం ద్వారా 2024 నాటికి ప్రతి ఇంటికీ కుళాయి కనెక్షన్ ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపట్టిందన్నారు. గతంలో ఒక వ్యక్తికి రోజుకు సగటున 45 లీటర్ల నీటిని అందించాలని,ఆ మేరకు తాగునీటి పథకాలను జల జీవన్ భాగంగా విస్త రించాలనేది అప్పటి పాలకుల ఆలోచనగా ఉండేదన్నారు. అయితే మారిన జీవన ప్రమా ణాల నేపథ్యంలో సగటున ఓ వ్యక్తికి రోజుకు 55 లీటర్లు అవసరమని గుర్తించి రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ తో,మళ్లీ ప్రతిపాదనలను తయారు చేశారన్నారు. గ్రామీణ నీటి సరఫరా, పారిశుధ్య విభాగం (ఆర్ డబ్ల్యూ ఎస్) అధికారులు ఈ పనులను ప్రత్యేక దృష్టితో పూర్తి చేస్తున్నారన్నారు. ఆముదా లవలస నియోజకవర్గంలో ప్రతి మండలంలో ఉండే గ్రామాలలో గల ప్రతి ఇంటికి కొళాయి ద్వారా శుద్ధి చేసిన స్వచ్ఛమైన త్రాగునీరు అందించ టమే తన అభిమతం అన్నారు. నియోజక వర్గంలో ప్రతి గ్రామాన్ని మౌలిక వసతులు కల్పించడం ద్వారా ప్రగతి పథంలో అడుగులు వేయించటమే తన లక్ష్యం అన్నారు. జల జీవన్ మిషన్ పనులు ప్రారంభం అయిన ప్రతి గ్రామంలోనూ, అతి త్వరలో ఇంటింటికి త్రాగునీరు అందించేలా అధికారులకు సమా యత్తం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి తమ్మినేని శ్రీరామ్ మూర్తి, వైస్ ఎంపీపీ మనుకొండ వెంకటరమణ, పిఎసిఎస్ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీనివాసరావు, అధికారులు పాల్గొన్నారు.

కిడ్నీ బాధితునికి హెల్పింగ్ హాండ్స్ ఆర్థిక సహాయం



విశాలాంధ్ర - కవిటీ : మండలంలోని జగతి గ్రామానికి చెందిన నిరుపేద లక్కోజు మల్లేశ్వరరావు గత కొంతకాలంగా కిడ్నీ వ్యాధితో బాధ పడుతున్నాడు. విషయాన్ని తెలుసుకున్న హెల్పింగ్ హాండ్స్ సభ్యులు తమ వంతుగా 5వేలు రూపాయలు ఆర్థిక సాయంతో పాటు నెల రోజులకు సరిపడే నిత్యవసర సరుకులను లక్కోజు మల్లేశ్వరరావు కుటుంబ సభ్యులకు అందజేశారు. మరి ఎంత మంది దాతలు ముందుకు వచ్చి మల్లేశ్వరరావు కుటుంబానికి ఆదుకోవాలని హెల్పింగ్ హాండ్స్ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్ సభ్యులు పాల్గొన్నారు.

ముంగెనకొండ క్వారీలో ప్రమాదవశాత్తు కార్మికుడు మృతి

విశాలాంధ్ర - బూర్జ/సరుబుజ్జిలి : మండలంలోని కొరగాం పంచాయతీ పరిధిలో గల ముంగెన్న కొండ క్వారీ పనులలో గురువారం సాయంత్రం ఒరిస్సా రాష్ట్రానికి చెందిన ఎం. గురుదాస్ ప్రమాదవ శాత్తు మరణించారు. గురుదాస్ వయస్సు 38 సంవత్సరాలు. ఆయన భార్య, కుమార్తె తో పాటు రొట్టవలస గ్రామంలో నివాసం ఉంటున్నట్లు బూర్జ ఎస్ఐ అశోక్ బాబు తెలియజేశారు. ప్రమాద సమయానికి అతని భార్య గ్రామంలో లేదని, తన స్వగ్రామానికి వెళ్ళినట్లు తెలియజేశారు. మృతుడిని పోస్టుమార్టం నిమిత్తం శ్రీకాకుళం రిమ్స్ ఆసుపత్రికి తరలించామని తెలియజేశారు. మృతుడు భార్య ఇచ్చిన సమాచారం ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు.

గ్రామ పంచాయతీ కార్యాలయం, శ్రీకూర్మం

రేఖా.నెం.06/2023 తే:16-06-2023ది

బహిరంగ వేలం మరియు టెండర్ నోటీసు

శ్రీకాకుళం జిల్లా గార మండలం, శ్రీకూర్మం గ్రామ పంచాయితి నందుదిగువ సుదహరించిన షెడ్యులు-1లో చూపబడిన లీజులు గ్రామ పంచాయతీకి చెందిన రెండు షాపు గదులు 2023-2024 సం.నకు నుండి 2025-2026 సం. (తే.01-07-2023)ది నుండి తే. 31-03-2026ది) వరకు గల 2 సంవత్సరముల 9 నెలల లీజు కాలమునకు బహిరంగ వేలం ద్వారా లీజు ఇచ్చుటకు మరియు 2022-23 వచ్చిన పాత బోర్‌వెల్ సామాగ్రి తే. 23-06-2023ది ఉదయం గం. 11-00 నుండి శ్రీకూర్మం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద బహిరంగ వేలం నిర్వహించబడును. వేలం పాటలలో పాల్గొనదలచినవారు గుత్త వివరమునకు ఎదురుగా చూపిన మొత్తమునకు తక్కువగాని విలువ గల మోతుబరి ధృవపత్రం దాఖలు చేసి పాల్గొనవలెను.

షెడ్యులు-1

ప.నెం.	లీజు వివరములు	లీజు కాలము	ధరావత్తు	సాల్వెన్సి ధృవపత్రం విలువ
1)	షాపు నెం.1	2 సంవత్సరముల 9 నెలల కాలము (తే.01-07-2023ది నుండి తే. 31-03-2026ది వరకు)	రూ. 30000/-	రూ. 50000/-
2)	షాపు నెం.2	2 సంవత్సరముల 9 నెలల కాలము (తే.01-07-2023ది నుండి తే. 31-03-2026ది వరకు)	రూ. 30000/-	రూ. 50000/-
	సామాగ్రి వివరములు	కాంట్రాక్టు పని కాలము	చెల్లించవలసిన ధరావత్తు	
3)	పాత బోర్‌వెల్ సామాగ్రి మరియు పనికిరాని రిక్షాలు	2022-2023 సం. కాలమునకు వచ్చిన పాత బోర్‌వెల్ సామగ్రి, పనికిరాని రిక్షాలు	రూ.1000/-	

టెండర్లు మరియు బహిరంగ వేలం ఎట్టి కారణం చూపి గాని, చూపకుండా గాని, వాయిదా వేయుట గాని, తిరస్కరించుట గాని, పూర్తి అధికారం యీ గ్రామ పంచాయతీకి, అందులకు సంబంధించిన అధికారులదై యుండును. పూర్తి షరతులు, ఇతర వివరములు కార్యాలయ పని వేళలయందు అడిగి తెలుసుకోవలెను.

సం.//-సి.హెచ్. శంకర రావు
కార్యనిర్వహణాధికారి (పంచాయతీ కార్యదర్శి)
గ్రామ పంచాయతీ, శ్రీకూర్మం.

గూనపాలేం సెక్టారులో జన్‌భాగీధారి

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : జన్‌భాగీదారి కార్యక్రమంలో భాగంగా గూన పాలేం సెక్టారులో సైకిల్ ర్యాలీ నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి గూనపాలేం సెక్టారు సూపర్ వైజర్ బి.యోగేశ్వరి, అంగన్‌వాడీ టీచర్ తలగాన రాజేశ్వరి, ఎస్ పార్వతీ, బి. సరస్వతిదేవి, డి. ముతలమ్మ, సునీత, ఆదిలక్ష్మ చిన్నమ్మలు, ఉమాదేవి, ప్రమీలా దేవి, 6 మంది అంగన్‌వాడీ టీచర్లు హాజరయ్యారు. పిల్లలందరూ స్కూల్‌కి రావాలి, పిల్లలందరినీ బడికి పంపాలంటూ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. తోటకి పువ్వులందం, బడికి పిల్లలు అందం, పెద్దలు పనికి, పిల్లలు బడికి, బాలకార్మికులను నిర్మూలిద్దామంటూ నినాదాలు చేస్తూ టీపీఎం హెచ్‌ఎస్ స్కూల్ నుంచి జన్‌భాగీధారీ కార్యక్రమం నిర్వహించారు.

మెట్టూరులో వైస్సార్ కంటి వెలుగు

విశాలాంధ్ర - కొత్తూరు : మండలం మెట్టూరు బిట్3 వంశధార కొలనీ లో శుక్రవారం వైస్సార్ కంటి వెలుగు కార్యక్రమం జరిగింద..స్థానిక ప్రభు త్వాసుపత్రి. అప్తాలమిస్ట్ ఇప్పిలి జానకి రామయ్య శిబిరానికి వచ్చిన 61 మంది కి తనిఖీలు జరపగా 13 మందికి దృష్టి లోపాలున్నట్లు గుర్తించారు. వీరికి ఉచితంగా కళ్ళద్దాలు ఇస్తున్నట్లు అప్తాలమిస్ట్ ఇప్పిలి తెలిపారు. అదే విధంగా 48 మందికి అంతరు కుసుమాలున్నట్లు గుర్తించి వారిని శ్రీకాకుళం రిమ్స్ ఆసుపత్రికి శస్త్ర చికిత్సలు కోసం తరలిస్తున్నట్లు ఆయన తెలిపారు.

‘ గడప గడపకు’ విజయవంతం చేయాలి

విశాలాంధ్ర - పలాస : పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధి 1వ వార్డు మొగిలిపాడులో రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పల రాజు శనివారం నిర్వహించనున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పలాస మున్సిపల్ చైర్మన్ గిరిబాబు అన్నారు. శుక్రవారం మొగిలిపాడు సచివాలయం-1లో సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, మెప్మా సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొగిలిపాడు గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేశామని, ఎవరైనా సంక్షేమ పథకాలు నోచుకొని వారు మంత్రి దృష్టికి తీసుకురావలని అన్నారు. కార్యక్రమంలో కమిషనర్ నాగేంద్రకుమార్, వార్డు ఇన్‌చార్జీ దున్న సత్యంలతో పాటు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

స్కూల్ బస్సులకు ఫిట్‌నెస్ తప్పనిసరి

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : స్థానిక ఇంధన శఖట తనిఖీ కార్యాలయం పరిధిలోని 5మండలాల్లోని స్కూల్ బస్సులకు ఫిట్‌నెస్ తప్పనిసరిగా చేయించుకోవాలని ఎం.వి.ఐ టి. దుర్గా ప్రసాద్ అన్నారు. 12 స్కూల్ బస్సులు ఇంకా ఫిట్‌నెస్ చేయించుకోలేదని, ఈ నెలాఖరు నాటికి ప్రతీ బస్సు అన్ని ధృవీకరణ పత్రాలు చేయించుకోవాలని, అనుభవజ్ఞులైన డ్రైవర్లను మాత్రమే వినియోగించాలని, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా లేని వాహనాలపై తగిన చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేసారు.

జగనన్నకు చెబుదాం ఫిర్యాదులపై ఎస్.ఓ సమీక్ష

విశాలాంధ్ర - జలుమూరు : ఎంపీడీవో కార్యాలయంలో జగనన్నకు చెబుదాం ఫిర్యాదులపై శుక్రవారం మండల ప్రత్యేక అధికారి రాజగోపాల్ రావు సమావేశం నిర్వహించారు. గత వారంలో ముఖ్యమంత్రికి ప్రజలు తెలియజేసిన సమస్యలుపై శాఖల వారీగా అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి అధికారులు చొరవ చూపాలన్నారు. సమస్యలు వారం రోజుల్లాగా పూర్తి చేసి సమాధానాలు తెలియజేయాలన్నారు. ప్రతివారం వచ్చే సమస్యలపై పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఎలక్ట్రికల్ పోల్‌ను ఢీకొన్న ఆర్టీసి బస్సు

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : గురువారం అర్ధరాత్రి ఒడిశా రోడ్డు రవాణా సంస్థకు చెందిన బస్సు పట్టణ పొలిమేరల్లోని స్నైడ్రాప్ వాటర్ ప్లాంట్ సమీపంలో ఎలక్ట్రికల్ పోల్‌కు ఢీకొట్టింది. పట్టణ ఎస్సై కో. గోవిందరావు తెలిపిన వివరాల మేరకు ఒడిశా నవరంగపూర్ నుండి కటక్ వెళ్తున్న ఒడిశా ఆర్టీసి బస్సు అతి వేగంగా ఎలక్ట్రికల్ పోల్‌కు ఢీ కొట్టడంతో సమీపంలో ఉండే మరో ఐదు విద్యుత్ స్థంభాలు కూడా దెబ్బతిన్నాయి. ఎలక్ట్రికల్ ఏ.ఈ ఫిర్యాదుతో బస్సును అతివేగంగా అజాగ్రత్తగా నడిపిన డ్రైవర్ బికాస్ పుహాన్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ ప్రమాదంలో ఎటువంటి ప్రాణ నష్ట జరగక పోవడంతో ప్రయాణీకులు ఊపిరి పీల్చుకున్నారు.

సాగునీరు సక్రమంగా అందించకపోతే ఉద్యమిస్తాం

విశాలాంధ్ర - ఎచ్చర్ల : నారాయణపురం కుడి కాలువలో పూడికలు తీసి సాగునీరు సక్రమంగా అందించక పోతే ఉద్యమిస్తామని ఏపీ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కే మోహన్ రావు హెచ్చరించారు. కాలువ స్థితిగతులను శుక్రవారం రైతు సంఘం నేతలు, రైతులతో కలిసి పరిశీలించారు. దుప్పల వలస వద్ద సిమెంటు కట్టడాలు కూలి అడ్డంగా పడి ఉండడంతో నీరు ముందుకు ప్రవహించే పరిస్థితి లేదన్నారు. జాతీయ రహదారి నవభారత జంక్షన్ ఫ్లైఓవర్ వద్ద మట్టి పేరుకుపోయి ఉందన్నారు. పిచ్చి మొక్కలు, గుర్రపు డెక్క తో నిండి ఉందన్నారు. కాలువలో ఉన్న అడ్డంకులను తొలగించి శివారు గ్రామాల వరకు సాగునీరు సక్రమంగా అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పొందూరు చంద్ర రావు, తోనంగి నందోడు,గొల్లపల్లి శ్రీరామ్ మూర్తి, రాజేష్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

రైతు క్షేమమే సర్కారు లక్ష్యం : స్పీకర్ తమ్మినేని సీతారాం

విశాలాంధ్ర - పొందూరు : రైతు సంక్షేమమే సర్కారు లక్ష్యంగా పనిచేస్తుందని ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. విత్తనాలు సరఫరా నుండి ఎరువులుపై రాయితీ అందిస్తూ, పంట కొనుగోలు వరకు సర్కారు రైతు సేవకు సిద్ధంగా ఉందన్నారు. దళారి వ్యవస్థ దరి చేరకుండా రైతుకు మేలైన మద్దతు ధర లభిస్తుందన్నారు. శుక్రవారం పొందూరు మండలం తండ్యం గ్రామంలో రైతు భరోసా కేంద్రం వద్ద వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు రాయితీతో కూడిన విత్తనాలను అందజేసే కార్యక్రమంలో సభాపతి పాల్గొని విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదాతలకు ఖరీఫ్ లో రాయితీ వరి విత్తనం పంపిణీకి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాల (ఆర్బీకేలు) ద్వారా 13 రకాల వరి విత్తనాల పంపిణీకి చొరవ తీసుకుందన్నారు.. గతేడాది రాష్ట్రంలో 39.54 లక్షల ఎకరాల్లో వరి సాగు కాగా,ఈ ఏడాది 41.20 లక్షల ఎకరాల్లో సాగు చేయాలని లక్ష్యమన్నారు. ప్రస్తుత సీజన్ కోసం ఏపీ విత్తనాభివృద్ధి సంస్థ ద్వారా సర్టిఫై చేసిన 2.37 లక్షల క్వింటాళ్ల రాయితీ విత్తనాన్ని రైతులకు అందిస్తున్నమన్నారు.సబ్సిడీ విత్తన పంపిణీ ప్రక్రియను పర్యవేక్షించేందుకు జిల్లా స్థాయిలో ప్రత్యేకంగా పర్యవేక్షణ కమిటీలు ఏర్పాటు చేశారన్నారు. సబ్సిడీ విత్తనంతో నాటిన పంటను తప్పనిసరిగా ఈ క్రాప్ నమోదు చేసుకునేలా రైతులకు చైతన్య వంతులు చేసినట్లు తెలిపారు. దీనిపై వ్యవసాయ సలహా మండళ్ల ద్వారా రైతులకు అవగాహన కల్పించిందన్నారు. సాగుకు అనుకూల వంగడాలు, మేలైన సాగు, నీటి యాజమాన్య పద్ధతులపై ఆర్బీకేల ద్వారా విస్తృత ప్రచారం చేపడుతున్న విషయాన్ని స్పీకర్ గుర్తు చేశారు. రైతు సంక్షేమమే రాష్ట్ర ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అంతిమ ధ్యేయమని స్పీకర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ లోలుగు కాంతా రావు, పిఎసిఎస్ అధ్యక్షులు కొంచాడ రమణ మూర్తి, మండల పార్టీ అధ్యక్షుడు వప్పల రమేష్ కుమార్ మార్కెట్ కమిటీ చైర్మన్ బడాన సునీల్, స్థానిక ఎంపీటీసీ వడగ మోహనరావు, ప్రముఖ వ్యాపారవేత్త గుడ్ల మోహన్ రావు స్థానిక నాయకులు గుననా కృష్ణ,మీసాల రమణ, రామ చంద్రరావు, శ్యామలరావు అగ్రికల్చర్ ఏడి వద్దది శ్రీనివాసరావు, నాలుగు మండల లా వ్యవ సాయ అదికారులు బాబ్జి, మోహనరావు, పద్మనాభం, రాజేష్ తదితర వైఎస్ఆర్ పార్టీ సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి రాజకీయ ఒత్తిళ్లు తగదు

మాజీ ఎమ్మెల్యే సత్యవతి

విశాలాంధ్ర - ఆమదాలవలస : గ్రామదేవత పాలపోలమ్మ తల్లి ఆలయ అభివృద్ధిపై రాజకీయ ఒత్తిళ్ల ఉండరాదని ఆముదాలవలస మాజీ ఎమ్మెల్యే, ఆలయ గౌరవ సభ్యులు బొడ్డేపల్లి సత్యవతి కమిటీ సభ్యులకు సూచించారు. శుక్రవారం ఆముదాలవలస గ్రామదేవత పాలపోలమ్మ తల్లి ఆలయ ఆవరణలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆలయం అభివృద్ధి చెందుతున్న తరుణంలో అందుకు భిన్నంగా ఏ రాజకీయ పార్టీ కి చెందిన వారైనా రాజకీయ ఒత్తిళ్లు పెట్టరాదని కార్యనిర్వాహణ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు ఆటంకాలు ఏర్పరచ వద్దని సూచించారు. సుమారు ఐదు దశాబ్దాల క్రితం ఏర్పాటు అయిన పాల పోలమ్మ తల్లి ప్రాంతాన్ని అందరి ఆదరాభిమానాలతో అభివృద్ధి చేసుకొని ఇన్నాళ్లకు ఒక ఆకారం రూపుదిద్దుతుందని అన్నారు. అభివృద్ధికి దూరమైన ఆలయాన్ని ప్రస్తుత పరిస్థితుల్లో అభివృద్ధి చెందుతున్న దశలో రాజకీయం అభివృద్ధికి అంటగట్టరాదని ఆమె సూచించా రు. ఆలయ అభివృద్ధి కోసం అప్పట్లో కమిటీ నియమించి చర్యలు తీసుకున్నామని, ఇది ఏ వ్యక్తిగత స్వార్థానికి కాదని గుర్తు చేశారు. అలాగే కమిటీ సభ్యులపై ఎటువంటి అవినీతి ఆరోపణలు వచ్చిన వాటిపై ఎగ్జిక్యూటివ్ బాడీ సమావేశపరిచి అందులో తీసుకున్న నిర్ణయాలపై కమిటీ సభ్యులు అభ్యంతరాలు ఉంటే తెలపవచ్చని సభ్యులకు సూచించారు. అలాగే గ్రామ దేవత ఒక వ్యక్తికి, ఒక గ్రామానికి చెందింది కాదని, అందరి సహాయంతో గ్రామానికి అంతా దేవత అని అన్నారు. దేవత ఆలయాలపై ఏ ఒక్కరు కూడా తప్పుడు ప్రచారాలు చేయరాదని అటువంటి సాంప్రదాయాలను రాజకీయ పార్టీ నేతలు కూడా నమ్మరాదని ఆమె ఎతువు పలికారు. ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సలహాలు, సూచనలతో పాటు సహాయం కూడా అందించాలని పిలుపునిచ్చారు. మన ఆలయం మన కీర్తిని నిలుపుతోందని గుర్తు చేశారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు కూన అప్పల నాయుడు, కె.శ్యామ్ ప్రసాద్, శిల్లా గురునాథ్, ఏ రామకృష్ణ లతో పాటు తమ్మినేని విద్యాసాగర్,బి గోవిందరావు, బివి రమణమూర్తి, టీ.గురయ్య, కె.రామకృష్ణ, పి.సత్యం, పి.అయ్యప్ప, ఆలయ మేనేజర్ వేణు గోపాలరావు, ఆలయ అర్చకులతో పాటు కృష్ణాపురం యువత సభ్యులు పాల్గొన్నారు.

అభివృద్ధికి అంతా సహకరించా : ప్రొఫెసర్ బిడ్డిక అడ్డయ్య

విశాలాంధ్ర - ఎచ్చర్ల : దేశంలోని ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో అగ్రగామిగా నిలిచేందుకు అంతా సహకరించాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ ప్రిన్సిపాల్ మేధావుల చర్చాగోష్ఠి ఐక్య కార్యాచరణ కమిటీ చైర్మన్ ప్రొఫెసర్ బిడ్డిక అడ్డయ్య కోరారు. అంబేద్కర్ వర్సిటీలో రాష్ట్ర విభజన హామీలు - కేంద్ర ప్రభుత్వం పాత్ర అనే అంశంపై శుక్రవారం జరిగిన మేధావుల చర్చ గోష్ఠిలో ఆయన మాట్లాడారు. ప్రత్యేక హోదా హామీ ఇప్పటికీ అమలు కాలేదన్నారు. తెలంగాణ నుంచి మన రాష్ట్రానికి రావలసిన నిధుల విషయంలో కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. రాష్ట్ర జీవనాడి అయినా పోలవరం ప్రాజెక్టు పూర్తికి కేంద్రం పూర్తిస్థాయిలో నిధులు మంజూరు చేస్తే ప్రతి ఎకరం సస్యశ్యామలమవుతుందని చెప్పారు. ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం ఉన్నత విద్యలో బోధన, బోధనేతర సిబ్బంది నియామకం కాంట్రాక్టు దినసరి వేతనంపై పనిచేస్తున్న ఉద్యోగుల హామీలను నెరవేర్చాలన్నారు. వర్సిటీ అసిస్టెంట్, కాంట్రాక్ట్ ప్రొఫెసర్లు, డాక్టర్ బి.వి. రమణమూర్తి, డాక్టర్ హనుమంతు సుబ్రహ్మణ్యం, యు శాంతి, రాజేంద్రప్రసాద్ తదితర వక్తలు మాట్లాడుతూ రాష్ట్ర విభజనతో మన రాష్ట్రానికి చాలా నష్టం వాటిల్లిందన్నారు. తమిళం కు ప్రాచీన హోదా ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం తెలుగు భాష విషయంలో విస్మరించిందన్నారు. ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాల అభివృద్ధికి కేంద్రం ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయాలని కోరారు. విభజన హామీల్లో కేంద్ర ప్రభుత్వ సంస్థలు ప్రాజెక్టులకు పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయలేదన్నారు. ఈ సమస్యలన్నింటిపై నేతలంతా పోరాటం చేయాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ బోధనా సిబ్బంది, డాక్టర్ జె ఎల్ సంధ్యారాణి, ఎన్ గోవిందరాజు అచ్యుతరావు, మల్లికార్జున రావు, రామకృష్ణ, కే ఉదయ్ కిరణ్, ఆర్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

బ్లడ్ డొనేషన్ డే సందర్భంగా...

విశాలాంధ్ర - ఎల్ఎన్‌పేట : ఈరోజు బ్లడ్ డోనేషన్ సందర్భంగా టెక్కలి జిల్లా ఆసుపత్రిలో బ్లడ్ డొనేట్ చేసిన సరిఫికేట్ టెక్కలి సబ్ కలెక్టర్ టీ,రాహుల్‌కుమార్‌రెడ్డి చేతిల మీదుగా అందుకున్న ఎల్ఎన్‌పేట మండల ప్రత్యేక ఆహ్వానితులు రెడ్డి రామారావు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్ర మంలో ఎంపీడీఓ కాశీప్రసాద్, మరియు సిబ్బంది, తహశీల్దార్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో పలు కుటుంబాలు చేరిక

విశాలాంధ్ర - కవిటి : మండలంలోని లండారి పుట్టుగ గ్రామానికి చెందిన తెదేపా పార్టీకి చెందిన 20 మండలం లండారిపుట్టుగ గ్రామ ప్రజలు ఘనంగా ఆహ్వానించి సన్మానించారు అనంతరం టిడిపి కి చెందిన 20 కుటుంబాలు వైఎస్ఆర్సిపి పార్టీలో ఎమ్మెల్సీ నర్తు రామారావు ఆధ్వర్యంలో చేరారు. జిల్లా స్థానిక సంస్థల శాసన మండల సభ్యులు నర్తు రామారావు, కవిటి మండల ఎంపీపీ ప్రతినిధి వైఎస్ఆర్సిపి కన్వీనర్ కడియాల ప్రకాష్ సమక్షంలో వైయస్సార్సిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్సీ రామారావు పార్టీ కండువా వేసి ఆహ్వానించారు.అనంతరం లండారిపుట్టుగ గ్రామస్తులు ఎమ్మెల్సీ రామారావు కు ఎంపీ ప్రతినిధి కడియాల ప్రకాష్ కు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు నర్తు శివాజీ,వైయస్సార్ సిపి నాయకులు,కార్యకర్తలు,గ్రామస్తులు,అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

నకిలివిత్తనాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : ఖరీఫుసీజన్‌లో వరి సాగు చేస్తున్న రైతులు ప్రైవేటు వ్యక్తులు వద్ద నాణ్యతలేని నకిలి విత్తనాలు కొని మోసపోకండని జడ్పీటీసీ దుబ్బ వెంకటరావు అన్నారు. ఆయన శుక్రవారం మండలంలోగల కొత్తపల్లి సచివాలయం పరిధిలో రైతులకు ప్రభుత్వ పంపిణీ చేసిన నాణ్యమైన వరి విత్తనాలను అందజేశారు. ఈ సందర్భంగా యాన మాట్లాడుతూ ప్రభుత్వ నాణ్యమైన విత్తనాలను రైతులకు అవసరమైన మేరకు రైతుభరోసా కేంద్రాలు ద్వారా సబ్సిడీపై అందజేయటం జరుగుతుందని దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా కొన్ని గ్రామాల్లో కొంతమంది వ్యాపారులు ప్రభుత్వం నుంచి అనుమతి పత్రాలు లేకుండా నకిలి విత్తనాలు తెచ్చి రైతులకు అరువుఇచ్చి సొమ్ము చేసుకుంటున్నారని, అలాంటి వారి వద్ద కొనుగోలు చేస్తే వరి దిగుబడి రాకపోవడంతో పాటు వివిధ రకాల తెగుళ్లబారిన పడతాయన్నారు. అలాగే కొత్తపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు జగనన్న విద్యాదీవన కిట్లును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ, సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

తిలారు రోడ్డుకి మోక్షం కలిగేది ఎప్పుడో....!

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : నరసన్నపేట నియోజకవర్గం తిలారు రోడ్డు పరిస్థితి అధ్వానంగా తయారయ్యిందని సిపిఐ పార్టీ నాయకులు లక్కోజి శ్రీనివాసరావు అన్నారు. ఆయన శుక్రవారం తిలారు రోడ్డును పరిశీలించి అనంతరం విలేకర్లుతో మాట్లాడారు. నరసన్నపేట నుంచి పాతపట్నం, శ్రీముఖలింగం వైపు వెళ్లే వాహనాలు వలన నిత్యం రద్దీ ప్రాంతం అయినప్పటికీ ఈ రోడ్డు పరిస్థితి చక్కదిద్దే ప్రయత్నం ఇంతవరకు చేయకపోవడం దుర్మార్గమని, ఇటువైపుగా వెళుతున్న ప్రజాప్రతినిధులు గాని, అధికారులు గానీ ఈ రోడ్డును పూర్తిచేసే ప్రక్రియ ఇంతవరకు చేయకపోవడం చాలా అన్యాయమని, ఇటువైపుగా వెళుతున్న ప్రయాణికులు నిత్యం దుమ్ము, ధూళితో వారి కళ్ళు నిండుతున్నాయని, ప్రజలందరూ తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారని వెంటనే ఈ విషయంపై స్థానిక అధికారులు స్పందించి రోడ్డును పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - పలాస : ముఖ్యమంత్రి జగన్ గతంలో ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ రాష్ట్రం కంటే అదనంగా జీతం, గ్రాడ్యూటీ చెల్లించాలని అంగన్వాడీలు కోరారు. ఈ మేరకు శుక్రవారం పలాస ఐసిడిఎస్ పి.వో డి.శార్వాణికి అంగన్వాడీలు వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యలు వెంటనే పరిష్కారించాలని, లేకుంటే జూలై 10, 11వ తేదీల్లో జిల్లా కేంద్రాల్లో నిరసన కార్యక్రమం చేపడతామని అన్నారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యూటీ చెల్లించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ 5 లక్షలు, జీతంలో సగం పింఛను అమలు చేయాలని, హెల్పర్లుకు ప్రమోషన్లుతో పాటు వయో పరిమితి 50 సంవత్సరాలు పెంచాలని, వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ మోను చార్జీలు పెంచాలని, అంగన్వాడీ కేంద్రాలకు ప్రభుత్వమే గ్యాస్ సరఫరా చేయాలని అన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్.గణపతి, యూనియన్ కార్యదర్శి బి.ఆదిలక్ష్మీ, కార్యకర్తలు, ఎస్.ఉమాబాయి, బి.ఈశ్వరమ్మ, ఎస్.సుమతిలు పాల్గొన్నారు.

రక్తదానంతోనే ప్రాణ దానం

విశాలాంధ్ర - పొందూరు : రక్తదానంతోనే ఆరోగ్యవంతమైన ప్రాణధానం సాధ్యమవుతుందని పొందూరు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి .రామారావు అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెడ్ క్రాస్ రక్తనిధి దాతల దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని పై విధంగా అన్నారు. అన్ని దానముల కన్నా రక్తదానం పవిత్ర పుణ్యధారణంగా భావించాలని కోరారు. మనిషి శరీరంలో13.5 గ్రాముల రక్తం ఉన్న ప్రతి వ్యక్తి, తోటి వ్యక్తి ఆపదలో ఉన్న సమయాన్ని గుర్తించి రక్తదానం చేయాలనిఅన్నారు. నేటితరం యువత రక్తదానం చేసి ప్రాణదాతలు కావలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. యువత లేనిపోని అపోహలకు స్వస్తి చెప్పి, ఆపదలో ఉన్న రోగులకు ఆదరించే విధంగా చూడాలని కోరారు. యువత రక్తదానం చేయటం వల్ల కొత్త రక్త కణాలు ఉద్భవించి ఆరోగ్యవంతమైన ఉత్సాహంతో యువత మెలుగుతారని తెలిపారు.విద్యార్థు లందరికీ మార్గదర్శనం చేశారు. మొత్తం 20 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ ఆంధ్రప్రదేశ్‌అడ్ హాక్ కమిటీ సభ్యులు కాళ్ళకూరి శాంతారాం, రేడ్ క్రాస్ సబ్ బ్రాంచి ప్రతినిధి కుమిలి రాజేష్,జిల్లా రెడ్ క్రాస్ పక్షాన డా.పాత్రుడు,పవన్,ప్రకాష్, సాయి,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అండగా సీఎం జగనన్న : అందవరం

విశాలాంధ్ర - హిరమండలం : విద్యాలో రానిస్తున్న విద్యార్థులకు (ఆణిముత్యాల కు) రాష్ట్ర ముఖ్య మంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి అండ గా నిలుస్తున్నారని పిఎసి ఎస్ అధ్యక్షులు అందవరం వెంకట్ సురేష్ అన్నారు. శుక్రవారం హిర మండలం ప్రభుత్వఉన్నత పాఠశాలలో 10 వ తరగతి లో ఉత్తమ ప్రతిభ కనబరిచిననలుగురు ఆణిముత్యాల విద్యార్థుల కు ప్రభుత్వం అందజేస్తున్న నగదు బహుమతి ని ఎవి సురేష్ చేతులు మీదుగా అందజేశారు. పొన్నాన ఢిల్లేశ్వర రావు 581 మార్కులు సాధించారు. ఎం హాసిని 581 మార్కులు సాదించారు. వీరు ఇద్దరికి మొదటి బహుమతి కింద చెరో 3 వేల రూపాయలు అందజేశారు. రెండో బహుమతి బి తేజేశ్వరరావు 2 వేల రూపాయలు, మూడో బహుమతి పొన్నాన హార్సినికి ఒక వెయ్యి రూపాయలు చొప్పున అంద జేశారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ ఏవీ సురేష్ మాట్లాడుతూ నాడు నేడు క్రింద పాఠశాల ల రూపు రేఖ లను మార్చిన ఘనత జగనన్న కె దక్కుతుందని స్కూల్స్ ప్రారంభం రోజే విద్యా కానుక కిట్లను కూడా అందించిన ఘనత సీఎం జగన్ దేనని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ డి సుందరమ్మ సచివాలయ కన్వీనర్ బూర శ్రీనివాస్,, ఎస్ఎంసి చైర్మన్ గొర్లెకృష్ణ వేణి సురేష్, ప్రధానో పాధ్యాయులు సిహెచ్ మణి కుమార్, ఉపాధ్యాయులు ఆర్ లక్ష్మి, ఆర్ అరుణ, కె.కాంతారాజు, వార్డు మెంబెర్ టి.మాధవ రెడ్డి, పి.శంకర్ రావు, ప్రసాద్ వండా, విద్యార్థులు తల్లి దండ్రులు పాల్గొన్నారు.

బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలి : ఐసీడీఎస్ పీఓ శార్వాణి

విశాలాంధ్ర - కాశీబుగ్గ : విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని, ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రజలకు సకాలంలో అందేలా చూడాలని కాశీబుగ్గ ఐసిడిఎస్ పి.వో శార్వాణి అన్నారు. శుక్రవారం పలాస, వజ్రపుకొత్తూరు మండలాలకు నూతనంగా ఎంపికైన అంగన్వాడీ కార్యకర్తలు, మిని అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలకు నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పలాస, వజ్రపుకొత్తూరు మండలాలకు సంబంధించి 9 మంది అంగన్వాడీ, మినీ అంగన్వాడీ ఆయా పోస్టులను ప్రభుత్వం నియమించిందని, వారు తమ విధులు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో యుడిసి అప్పారావు, ఐసిడిఎస్ సూపరవైజర్లు పాల్గొన్నారు.

మార్కెట్ యార్డు మాటున మరో సారి మోసం చేసే యత్నం..
దిక్కు తోచని స్థితిలో జీడి రైతులు..!

విశాలాంధ్ర - పలాస : జీడిపప్పు వ్యాపారంలో లాభాలు రుచి మరిగిన వ్యాపారులు మరో మోసానికి తెర లేపారు అని జీడి రైతుల సంఘం నాయకులు అన్నారు.శుక్రవారం బొడ్డపాడు లో జీడి రైతుల సంఘం సమావేశం కన్వీనర్ టి.అజయ్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ గురువారం మార్కెట్ యార్డు లో సమావేశం అయిన జీడి వ్యాపారులు, మార్కెట్ యార్డు ద్వారా 8,000 రూపాయలకే జీడి పిక్కలను రైతుల నుంచి కొనుగోలు చేస్తామని ప్రకటించడం మరో మోసానికి తెర లేపారు అని దుయ్య బట్టారు. సాంప్రదాయంగా వ్యాపారులకు,రైతులకు మాత్రమే గతంలో వ్యాపార లావాదేవీలు ఉండేవి, దళారీ వ్యవస్థను పరిశ్రమ దారులు, వ్యాపారస్తులే సృష్టించి భారీ మోసాలకు తెర లేపారు.. జీడి పప్పు రేటు, రైతుసాగు ఖర్చు పరిగణ లోకి తీసుకొని పిక్కల ధర నిర్ణయించాలని కోరారు. రోడ్డు పై పెనం మీద వేపి వ్యాపారం మొదలు పెట్టిన వ్యాపారులు,నేడు పరిశ్రమ స్థాయికి ఎదిగారు అంటే అందులో రైతు కూడా ఉన్నాడని,రైతుని ముంచేసే విధంగా వ్యాపారాలు చేయ కూడదని అన్నారు. స్థానిక పిక్కలకు ప్రాధాన్యత ఇచ్చి,రైతు గౌరవ ప్రదంగా బతికే ధర కల్పించాలని మంత్రి డా.సీదిరి అప్పలరాజు కోరినప్పటికీ వ్యాపారులు తమ లాభమే చూసుకోవడం సముచితం కాదని అన్నారు.కాబట్టి స్థానిక మంత్రి గారే బాధ్యత వహించి ప్రభుత్వం ద్వారా గా 80 కేజీల బస్తా 16000 రూపాయలకు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని సమావేశంలో రైతు నాయకులు డిమాండ్ చేశారు. లేకుంటే రైతుల సత్తా తెలియ జేసెలా భవిష్యత్ పోరాటాలకి రైతులు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో, మద్దిల రామారావు, పోతనపల్లి కుసుమ, కుత్తుం డిల్లీరావు, కె.వినోద్ కుమార్, బత్తిన బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

సచివాలయాన్ని సందర్శించిన ఎంపీడీవో

విశాలాంధ్ర - జలుమూరు : మండల కేంద్రం జలుమూరు సచివాలయాన్ని ఎంపీడీవో ఎల్వీ అప్పారావు గురు వారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయం సిబ్బంది సమయ పాలన పాటించి ప్రజల అవసరాలు సమస్యలు పరిష్కరించాలని సిబ్బ ందిని సూచించారు. ముఖ్యంగా సచివాలయ పరిధిలో ఉన్న సమస్యలు మీ దృష్టికి వచ్చే సమయంలో వాటిని తక్షణమే పరిష్కరించాలని కోరారు. ఆయనతోపాటు పంచాయతీ విస్తరణ అధికారి పి. ఉమామహేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి శ్రీదేవి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

డ్రోన్ సర్వే ద్వారా భూ సమస్యలకు చెక్
- సర్పంచ్ పూడి వరప్రసాదరావు

విశాలాంధ్ర - కవిటి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డ్రోన్ సర్వే ద్వారా భూ సమస్యలకు చెక్ పెట్ట వచ్చునని సర్పంచ్ పూడి ప్రసాదరావు అన్నారు. ఈ మేరకు గురువారం మండలం లోని జగతి గ్రామంలో డ్రోన్ భూ సర్వేను సర్పంచ్ పూడి వరప్రసాద్ చేతుల మీదుగా ప్రారంభించారు. గతంలో డ్రోన్ సర్వే నిర్వహించగా సాంకేతిక కారణాల రీత్యా రీ సర్వే నిర్వహించడం జరిగిందని డ్రోన్ టీమ్ నంబర్స్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్రోన్ టీం నెంబర్స్ వేముల ప్రసాదరావు, తాటిపాకల శ్రీనివాసరావు,సర్వేర్ గోపి, వీఆర్వోలు వీరేంద్ర, గిరి, సచివాలయ సర్వేయర్లు సురేష్, వంశి, మౌనిక, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

302 మంది జర్నలిస్టులకు అక్రిడిటేషన్‌ల మొదటి జాబితా ఆమోదం

విశాలాంధ్ర - శ్రీకాకుళం : జిల్లాలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సంస్థలలో విధులు నిర్వహించుచున్న 302 మంది జర్నలిస్టులకు సంబంధించి అక్రిడిటేషన్ మొదటి జాబితాను జిల్లా కలెక్టర్ మరియు జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ శ్రీకేష్ లాఠకర్ ఆమోదించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ మరియు చైర్మన్ డిఎంఎసి, అధ్యక్షతన జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టుల సంబంధించిన విషయాలను చర్చించారు. ఇప్పటి వరకు ఆన్ లైన్ ద్వారా ధరఖాస్తు చేసిన జర్నలిస్టులు ప్రభుత్వ జారీ చేసిన జీఓ నంబర్ 38ను అమలు చేయాలన్నారు. ధరఖాస్తు చేసుకొని సదరు ధరఖాస్తులను జిల్లా పౌర సంబంధాల కార్యాలయానికి అందజేయాలని అన్నారు. నిబంధనలను అనుసరించి ధరఖాస్తులు చూసి మంజూరు చేయాలని తెలిపారు. జిల్లా పౌర సంబంధాల అధికారి కె.బాలమాన్ సింగ్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు అనుసరించి ఆన్ లైన్ లో వచ్చిన ధరఖాస్తులను అర్హత గల జర్నలి స్టులకు అక్రిడిటేషన్ ల మంజూరుకు పరిగణనలోకి తీసుకున్నట్లు కమిటీకి వివరించారు. అనంతరం జిల్లాలో నూతనంగా ఏర్పాటు కాబడిన కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్మెన్ కు పుష్పగుచ్ఛం ఇచ్చి దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు కె.వేణుగోపాలరావు, కె.శివశంకర్, ఎన్.ఈశ్వరరావు, ఎస్. జోగి నాయుడు, కె. జయ శంకర్, ఆర్టీసీ డిపో మేనేజర్, కె.ఆర్.యస్. శర్మ, వై.ఎస్.ఆర్.ఆరోగ్యశ్రీ ట్రస్ట్ జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ ప్రకాషరావు, కార్మిక శాఖ, కన్వీనర్, డిఐపిఆర్‌ఓ ఎస్వీ రమణ, డివిజనల్ పౌర సంబంధాల అధికారి నత్తల రాజు, పి.ఆర్.ఓ ఆర్.ఆర్ మూర్తి, ఎఇలు పుణ్యవతి, అప్పలనాయుడు, ఎవిఎస్ జివి రవి కుమార్, ఫోటో గ్రాఫర్ రాజు పాల్గొన్నారు.

సభాపతిని కలిసిన రహదారుల భవనాల శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్

విశాలాంధ్ర - ఆమదాలవలస : నియోజకవర్గం పరిధిలో రహదారులు,ప్రభుత్వ భవన నిర్మాణాల విషయంలో నాణ్యత ప్రమాణాలు పాటించేలా చర్యలు చేపట్టాలని ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం సూచించారు. అధునాతన వస్తు సామాగ్రి,టెక్నాలజీ వినియోగించడం ద్వారా రహదారుల నిర్మాణాలు, భవనాల నిర్మాణాలు ఎక్కువ కాలం మన్నికలో ఉండటం సాధ్యపడుతుందని అభిప్రాయపడ్డారు. శ్రీకాకుళం రహదారుల భవనాల శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఐ వి ఎస్ జగన్నాథం శుక్రవారం సభాపతి ని గౌరవపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా స్పీకర్ తమ్మినేని మాట్లాడుతూ రహదారులు తో పాటు, వంతెనలు,భవనాలు నిర్మాణాల పనులు వేగవంతం అయ్యేలా చూడాలని కోరారు. పనులపై పటిష్టమైన పర్యవేక్షణ ద్వారా నాణ్యత ప్రమాణాలు సాధ్యమన్నారు.తన నియోజకవర్గ పరిధిలో నిర్మాణంలో ఉన్న బలసల రేవు వారధి నిర్మాణం, శ్రీకాకుళం నుండి ఆముదాలవలస వరకు నాలుగు లైన్ల రహదారుల నిర్మాణం, పురుషోత్తపురంలో గల సి హెచ్ సి భవనాలు తో పోటు, రహదారుల భవనాల శాఖ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు.రహదారులు నిర్మాణాలు.. జాతీయ రహదారులు నిర్మాణానికి ఏ మాత్రం తీసి పోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో రోడ్డు నెట్వర్క్ విస్తరణలో ప్రధానంగా దృష్టి సారించాలని కోరారు. రోడ్ల విస్తరణ ద్వారా గ్రామీణ ప్రాంతాలను ముఖ్య పట్టణాలకు అనుసంధానం చేయడం ద్వారా రవాణా వ్యవస్థ మెరుగవుతుందన్నారు. ఈ దిశగా చర్యలు చేపట్టాలని కోరారు. అవసరమయ్యే చోట్ల పనులు గుర్తించడం, డి పి ఆర్ లు పూర్తిచేసుకుని అనుమతులు పొంది జరుగుతున్న రహదారుల పనుల్లో నాణ్యత విషయంలో రాజీ పడకుండా చూడాలన్నారు.